

www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

ఆదివారం 4, మే 2025

పేజీలు: 04

# భారత రాజ్యాంగ పరిరక్షణను ప్రతీఒక్కరూ కాపాడుకోవాలి

- రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి : ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-మే 3:

భారత రాజ్యాంగ పరిరక్షణను ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్, జైబాపు, జైభీమ్, జైసంవిధన్ కార్యక్రమం పాలకుర్తి ఇంచార్జ్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌లు ఏఐసీసీ పీసీసీ ఆదేశాల మేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ ఆధ్వర్యంలో మండలంలోని హరిపిరాలలో జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు పై ఉందన్నారు ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు ముందుకు మిగతా 2లో..



# హైటెక్ హంగులతో తొర్రూర్ నుంచి ఉప్పల్‌కు రెండు ఏసీ బస్సులు ప్రారంభం

- మహిళలను లక్షాధికారులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- మహాలక్ష్మి, గృహజ్యోతి, సన్న బియ్యం, యువ వికాస పథకాలు చరిత్రలో నిలిచిపోతాయి
- ఈ ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే
- పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి, కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ఝాన్సీరెడ్డి



తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-మే 03:

ప్రభుత్వ ఆదేశాలననుసరించి తొర్రూర్ టీఎస్ ఆర్టీసీ డిపో మేనేజర్ వి.పద్మావతి ఆధ్వర్యంలో తొర్రూర్ బస్టాండ్‌లో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా హైటెక్ హంగులతో కొత్త సర్వీసులను లాంచ్ చేసేందుకు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌తో, ఆర్టీసీ యాజమాన్యంతో కలిసి తాజాగా తొర్రూర్ వయా తిరుమలగిరి మోత్కూరు మీదుగా హైదరాబాద్‌కు చేరుకునేందుకు రెండు రాజధాని ఏసీ బస్సులను 12.05 నిమిషాలకు జెండా ఊపి ప్రారంభించినట్లు డిపో మేనేజర్ వి.పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఆర్టీసీని ప్రగతి పథంలో నడిపించేందుకు, మహిళలకు ప్రాధాన్యతనిస్తూ పెద్దపీట వేస్తూ మహాలక్ష్మి పథకం గృహజ్యోతి, సన్న బియ్యం, యువ వికాస్ వంటి పథకాలు చేపట్టి చరిత్ర సృష్టించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. హైటెక్ బస్సులకు దీటుగా ప్రయాణికుల సౌకర్యార్థం మరింత మెరుగైన మిగతా 2లో..

# అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

- జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 3:



అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొంటుందని, రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్‌లు వేర్వేరుగా తెలిపారు. శుక్రవారం రాత్రి ఆకస్మికంగా కురిసిన వర్షానికి చిట్యాల మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తడిచిపోయింది. శనివారం ఉదయం అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్‌లు చిట్యాల వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను వేర్వేరుగా సందర్శించి తడిసిన వరి ధాన్యమును పరిశీలించారు. వ్యవసాయ మార్కెట్, పౌరసరఫరాల శాఖ అధికారులకు తడిసిన వరి ధాన్యాన్ని ఆరబెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అకాల వర్షం కారణంగా కొనుగోలు కేంద్రంలో తడిచిపోయిన ధాన్యాన్ని ప్రభుత్వమే మిగతా 2లో..



# భారత రాజ్యాంగ పరిరక్షణను ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలి

(మొదటిపేజీ తరువాయి..)

రావాలని కోరారు. అహింస శాంతి సిద్ధాంతాలను కాపాడుకునేందుకే ఏఐసీసీ ఉద్యమ కార్యక్రమమును రూపొందించింది అన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు ఏకం కావాలని పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగ అమలుకు 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్‌ను అవమానించే విధంగా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా "జై బాపు, జై భీమ్" కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాన్ని సాధించేందుకు రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఆదర్శంగా నిలిచిన గొప్ప రాజ్యాంగమని,రాజ్యాంగ పరిరక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వర రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, కిషోర్ రెడ్డి, డాక్టర్ పొనుగోటి సోమేశ్వర రావు, చిత్తలూరి శ్రీనివాస్, అశోక్ రెడ్డి, చెవిటి సధాక ర్, బూర్గుల ప్రశాంతి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు తోట అశోక్, యూత్ అధ్యక్షుడు గద్దల మధు, మహిళా అధ్యక్షురాలు చెవిటి లింగమ్మ, స్థానిక నాయకులు వల్లపు మల్లయ్య, వల్లపు నారాయణ, రావుల కిషన్ రెడ్డి, రణధీర్ రెడ్డి, పరశురాములు, రాఘవులు, గద్దల సుజాత తదితరులు పాల్గొన్నారు.









# హైటెక్ హంగులతో తొర్రూర్ నుండి ఉప్పల్‌కు రెండు ఏసీ బస్సులు ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి..)

సేవలు అందించేందుకు సురక్షితమైన వేగవంతమైన హైటెక్ హంగులతో రూపొందించిన రెండు రాజధాని ఏసి బస్సులను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఇప్పటికే ఆర్టీసీలో వీలైనంత సాంకేతికతను ఉపయోగిస్తున్నామని, ప్రయాణికులకు నిత్యం ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షించాలని మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని గతంలో పార్టీ వారికి కేటాయించినట్లు కాకుండా పక్క పకడ్బందీతో పార్టీలకతీతంగా అర్హులైన వారికే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించేలా నిర్ణయం తీసుకున్నామని నాయకులకు కూడా అర్హులైన వారినే అధికారులకు సూచించి సహకరించాలని కోరామని తెలిపారు. తొర్రూ రులో మినీ ట్యాంక్‌బండ్‌కు చిన్నపిల్లర్‌లు పెట్టి వదిలేసి 8 సంవత్సరాలు గడుస్తున్న పట్టించుకున్నానాదుడే కరువయ్యారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ చెప్పని పథకాలను కూడా అమలు చేస్తూ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకొని ప్రజల మెప్పు పొందుతుందన్నారు. టిఎఫ్ ఎడిసి కింద నాకు వచ్చిన ఐదు కోట్లను తొర్రూరు మినీ ట్యాంక్ బండ్ పనులకు ఖర్చు చేయనున్నామని బ్రిడ్జి పనుల ఆసంపూర్తిగా చేసి వదిలేసి వెళ్లిపోయారని ఆ బ్రిడ్జి నిర్మా ణం కొరకు మూడు కోట్ల రూపాయల ఎస్టిమేషన్ వేసి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కు పంపించామని,ఎనిమిది నుంచి పది కోట్ల వరకు నిధులతో మినీ ట్యాంక్ పనులు పూర్తి చేస్తామని అన్నారు. వంద పడకల ఆస్పత్రికి కూడా త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఇంకా తొర్రూర్ పట్టణం అభివృద్ధిలో చేయాల్సిన పనులు, మేనిఫెస్టోలో పెట్టిన పనులు చేపడతామని అన్నారు.అనంతరం డిపో మేనేజర్ వి పద్మావతి మాట్లాడుతూ.. తొర్రూరు డిపో నుండి వయా తిరుమలగిరి మోత్కూరు ఉప్పల్ వరకు రెండు ఏసి రాజధాని బస్సులను నడుపుతున్నామని తొర్రూర్ నుండి ఉప్పల్‌కు వెళ్ళేందుకు ఎసీ బస్ సమయం తొర్రూర్ నుండి ఉప్పల్‌కు 5:20, 11:00, 13:00, 18:30 ఉప్పల్ నుండి తొర్రూర్‌కు 6:50, 9:20, 14:40, 16:50 టైమింగ్ షెడ్యూల్‌ను నిర్ణయించామని టికెట్ ఫేర్ కూడా తొర్రూర్ నుండి ఉప్పల్‌కు 370 రూపాయలు తొర్రూర్ నుండి తిరుమలగిరికి 100 రూపాయలు తొర్రూర్ నుండి మోత్కూరుకు 150 రూపాయలు టికెట్ ఫెయిర్ నిర్ణయించామని అన్నారు. తొర్రూరు పట్టణ ప్రాంత పరిసరాలలో ఉన్న ప్రజలు ప్రయాణించుటకు ఇట్టి బస్సులను అందుబాటులోకి తీసుకొస్తున్నామని చిన్న వెహికిల్‌లో ప్రయాణం ప్రమాదం, పెద్ద వెహికల్‌లో ప్రయాణం సురక్షితం అనే నినాదాలు పాటిస్తూ ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని డిపో అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.విజయ్ కుమార్, ఎం ఎఫ్,జి.రజిత ట్రాఫిక్ ఇంచార్జి,ఎస్ మల్లికార్జున బస్టాండ్ ఎస్.ఎం,ఆర్ ఎస్ కుమార్, పి.మహేందర్ రెడ్డి సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్,తొర్రూరు డిపో సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.







## అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొంటుంది

(మొదటిపేజీ తరువాయి..)

కొనుగోలు చేస్తుందని రైతులు ఆం దోళన పడాల్సిన అవసరం లేదన్నారు. రైతులకు అవసరమైన టార్పాలిన్‌లు అందజేయాలని మార్కెటింగ్ శాఖ అధికారిని ఆదేశించారు.

## గృహనిర్మాణ శాఖకు మంచి పేరు తేవాలి: పొంగులేటి

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 3:

గృహ నిర్మాణ శాఖకు మంచి పేరు తేవాలని ఇంజినీర్లను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు. ఎక్కడ తప్పు జరగకుండా చూసే బాధ్యత ఇంజినీర్లదే అన్నారు. న్యాక్‌లో 390 మంది అసిస్టెంట్ ఇంజినీర్లు శిక్షణ పూర్తి చేసుకున్నారు. రిజిస్ట్రేషన్ల శాఖలో పదోన్నతి పొందిన వారికి మంత్రి ఆర్డర్ కాపీలు అందజేసి మాట్లాడారు. తప్పు జరి గిందని చెబితే చాలు.. బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. టోల్‌ఫ్రీ నెంబర్ ఇస్తాం.. దానికి ఫోన్ చేసి వివరాలు చెప్పవచ్చు. నిజమైన పేదలకే ఇళ్లు కేటాయించాలి.. దీనిలో మ రో మాట లేదు. ఇళ్ల నిర్మాణంలో ఆధునిక సాంకేతికత వా డుతున్నాం. ఫేజ్-1 నుంచి ఫేజ్-4 వరకు జాగ్రత్తగా సిఫా రసు చేయాలి. అర్హులను ఎంపిక చేసేటప్పుడు అన్ని విష యాలూ పరిశీలించాలి. ఇళ్ల నిర్మాణంలో చిన్న ఫిర్యాదు వచ్చినా ఊరుకునేది లేదని పొంగులేటి తెలిపారు.

## పత్తి కొనుగోళ్లలో రూ.3వేల కోట్ల కుంభకోణం

- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపణ

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 3:

పత్తి కొనుగోళ్లలో రూ.3వేల కోట్ల కుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. పత్తి కొనుగోళ్ల కుంభకోణంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హస్తం ఉందని విమర్శించారు. రైతులు క్వింటాకు రూ.2వేలు నష్టపోయారన్నారు. తెలంగాణ భవన్‌లో శనివారం నాడు మీడియాతో సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. రైతు దగ్గర క్వింటాల్ పత్తిని రూ.5వేలకు కొనుగోలు చేసి... బ్రోకర్లు రూ.7వేలకు పైగా దండుకున్నారని పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు.పత్తి కొనుగోళ్ల వ్యవహారాన్ని సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని పెద్ది సుదర్శన్ రెడ్డి కోరారు. సీసీఐ, మార్కెటింగ్ అధికారులు పత్తి రైతులను మోసం చేశారని ఆరోపించారు. పత్తి కొనుగోళ్లను సీసీఐ ఆలస్యం చేయటంతోనే.. రైతులు నష్టపోయారని చెప్పారు. కేవలం 20 శాతం మంది రైతులే సీసీఐకు పంటను అమ్ముకున్నారన్నారు. మిగిలిన పంటను కాంగ్రెస్ నేతలు సిండికేట్‌గా ఏర్పడి.. సీసీఐకు అమ్ముకున్నారని ఆరోపణలు చేశారు. దీపావళి సందర్భంగా.. హైదరాబాద్‌లోని ఓ హోటల్లో సీసీఐ అధికారులు, ట్రేడర్ల మధ్య జరిగిన రహస్య సమావేశంలో ఈ కుంభకోణానికి బీజం పడిందని పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపణలు చేశారు.

# కఠోర సాధనపై దృష్టి సారిస్తే అనుకున్నది సాధించవచ్చు

## -మదర్స్ ల్యాప్ విద్యార్థులను సన్మానించిన ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

విలువైన సమయాన్ని వృధా చేయకుండా కఠోర సాధనపై దృష్టి సారిస్తే మీరు అనుకున్నది సాధించవచ్చని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పేర్కొన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా శనివారం విద్యార్థులను ఎస్పీ రావుల గిరిధర్ సన్మానించి అభినందించారు. ఈ పాఠశాలకు చెందిన కే.సింధుశ్రీ 600 మార్కులకు గాను 574 మార్కులు సాధించి వనపర్తి జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచింది. కృష్ణారెడ్డి 538, అమృత 534 మార్కులు సాధించి ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారు. 14 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వామి వివేకానంద లాంటి మహాత్ములను ఆదర్శంగా తీసుకొని చదువుతోపాటు సేవా భావం కలిగి ఉండాలని సూచించారు. ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండాలని, చదువుతోపాటు క్రమశిక్షణ కలిగి ఉండి తల్లిదండ్రులను, పెద్దలను, గురువులను గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మదర్స్ ల్యాప్ పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ ఎండి.అబ్దుల్ ముబీన్ పాల్గొన్నారు.

---

# సారయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు మార్చి 03**

మండలంలోని గోపలగిరి గ్రామానికి చెందిన అనుమాల సారయ్య ఇటీవల ఆకస్మికంగా మృతి చెందాడని,ఆయన కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, జాతీయ కార్యదర్శి అష్కోద భాస్కర్ లు అన్నారు. శనివారం ఆయన కుటుంబాన్ని పరామర్శించి చిత్రప టానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పిల్లి సుధాకర్ మాట్లాడుతూ నా చిన్ననాటి మిత్రుడు సారయ్య మృతి తీరని లోటన్నారు.ప్రభుత్వం తరఫున అందే సంక్షేమ పథకాలు వారి కుటుంబానికి చెందిన కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల మహేష్, జిల్లా యూత్ నాయకులు ఎనమాల రాకేష్ , నాయకులు ఎనమాల సుధాకర్, రజిత,కేషయ్య,విజయ్, యాకూబ్, బాబు శ్రీనివాస్, ఆయుర్వేదిక్ డాక్టర్ రవి, లక్ష్మీ ప్రసన్నకుమార్, బన్నీ,రాణా కీర్తి లక్ష్మి,మనో, మల్లయ్య, సుభాష్,లలిత, మరియమ్మ,సన్నీ తదితరులు పాల్గొన్నారు.

---



# అమ్మపల్లిలో సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎస్పి రావుల గిరిధర్

**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:**



మండల పరిధిలోని అమ్మపల్లిలో శనివారం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సీసీ కెమెరాలు ప్రారంభించారు. ఎస్సై శివకుమార్ నేతృత్వంలో గ్రామంలోని ప్రధాన రహదారుల్లో దాతల సాయంతో 10 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. గ్రామానికి చెందిన జగదీశ్వర్ రెడ్డి, సత్య రెడ్డి లతోపాటు గ్రామస్తుల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు. సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని సీసీ కెమెరాలు వల్ల భద్రతా ప్రమాణాలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. దొంగతనాల నివారణతో పాటు రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని చెప్పారు. అనంతరం సీసీ కెమెరాల దాతలు జగదీశ్వర్ రెడ్డి, సత్యా రెడ్డిలను ఎస్పీ గిరిధర్ శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డిఎస్పి వెంకటేశ్వరరావు సిఐ రాంబాబు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు విట్టా శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

# నూతన యాదవ సంఘం సభ్యుల ఎన్నిక

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు మేం 03**



పెద్దవంగర మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో శ్రీకృష్ణ యాదవ సంగం అధ్యక్షులను ఎన్నుకోబడిది, అధ్యక్షుడు నాన్న బాల గణేష్ , యాదవ్ ఉపాధ్యక్షుడు వంశీకృష్ణ యాదవ్, కోశాధికారి శ్రవణ్ కుమార్ యాదవ్, కుల పెద్దలు పెద్ద సొమ్మల్లు పెద్ద గొల్ల సారీ గొల్ల జంపయ్య యాదవ్ నాన్న బాల సాంబయ్య సాంబరాజు మల్లేష్ వివేక్ మల్లేశం పాపులు సీత ఎల్లయ్య రాసాల అశోక్ గంగరాజు సంపత్ సాయికుమార్ మల్లేష్ లింగయ్య నాన్న బాల నరేందర్, అజయ్ కుమార్, పవన్ కళ్యాణ్ , నాగయ్య , కొమురయ్య , రామస్వామి, సోమన్న, రాములు, వెంకన్న , సమ్మయ్య , లింగయ్య, చిన్న సోమల్లు , ప్రశాంత్ , నాన్న బాల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు..

# ముదిరాజ్‌ల సంక్షేమం కోసం కృషి చేస్తా

### కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ రావు

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మార్చి 03



ముదిరాజ్ కార్పొరేషన్ ద్వారా కేటాయించిన బడ్జెట్ నిధుల ద్వారా ముదిరాజ్‌ల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలంగాణ ముదిరాజ్ కో- అపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తెలిపారు. శనివారం మండలంలో అధికారిక కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్య అతిథిగా వచ్చిన ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ను మండల కేంద్రంలోని తొర్రూరు మండల ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజుల సంక్షేమం కోసం కేటాయించే నిధుల నుండి జిల్లాలో ఉన్న ముదిరాజుల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. మత్స్యకారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందన్నారు. నష్టపోయిన మత్స్య కార్మికు లకు ప్రభుత్వం ఆదుకునే విధంగా కృషి చేస్తానన్నారు. ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు గొడుగు శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో అకాల వర్షాలతో చెరు వులు, కుంటలు తెగి తీవ్ర నష్టంతో ఉన్న ముదిరాజ్ మత్యకారులను ఆదుకోవాలని, ఆర్థిక సహాయ సహకారలను రాష్ట్ర ప్రభు త్వం ద్వారా వచ్చే విధంగా వారు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముది రాజ్ మహాసభ చెంప్లపాలెం సొసైటీ సెక్రటరీ పులుగుజ్జ మహేష్ ముదిరాజ్, దంతాలపల్లి ప్రధాన కార్యదర్శి సాదు రాములు ముది రాజ్, భాషబోయిన పూర్ణచేందర్, పులుగుజ్జ రామచంద్రు ముదిరాజ్, కాగు నవీన్ ముదిరాజ్ పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నాయకులు సమన్యాయంతో పని చేయాలి

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మార్చి 03:

స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నాయకులు సమన్యాయంతో పని చేయాలి అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. మండలంలోని గంట్లకుంట, కాన్వాయ్ గూడెం, రామోజీ తండా గ్రామాలలో యూత్ కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీలను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువత పాత్ర ఎంతో కీలకమన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని యువత అత్యంత క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నాయకులు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీసు హరికృష్ణ గౌడ్, ఎండీ ముక్తార్ పాషా, ముత్తినేని సోమన్న, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎరుకుల సమ్మయ్య గౌడ్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యావర్థులు అవసరం లేదు...

### నన్ను నేరుగా వచ్చి కలవచ్చు.

### సమస్యలు పరిష్కరిస్తాం

### ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్

మహబూబాద్ నేటి ఫోకస్ న్యూస్ మే 03



పోలీస్ శాఖ అనేది ప్రజలకు సేవ చేయడానికి ఉండే సంస్థ. ప్రతి పౌరుడు తమ సమస్యలు, అభ్యర్థనలు, ఫిర్యాదులు నేరుగా పోలీస్ అధికారులకు తెలియజేసే హక్కు కలిగి ఉన్నారు. ఇందులో ఎటువంటి మధ్యవర్తులు, సిఫార్సుదారులు, లేదా ఎలాంటి ఇతర ప్రభావాలు అవసరం లేదు. ఎస్పీ ని కలవడానికి ఎవరైనా నేరుగా జిల్లా పోలీస్ కార్యాలయానికి రావచ్చు. మేము ప్రజల అవసరాలను గౌరవించి, పారదర్శకమైన విధానాలతో స్పందించడానికి కట్టుబడి ఉన్నాము. ఎస్పీ కార్యాలయం ప్రతిరోజూ విధివిధానాల ప్రకారం ప్రజలకు అందుబాటులో ఉంటుంది. ప్రజలు తమ సమస్యలను స్వయంగా చెప్పగలగడం ద్వారా సమస్యల పరిష్కారం త్వరితగతిన జరుగుతుంది. మధ్యవర్తులు లేదా ఇతరులు ప్రజల సమస్యలను తప్పుగా లేదా వక్రీకరించిన విధంగా తెలియజేసే అవకాశం ఉంది. అందువల్ల, ప్రజల సౌకర్యార్థం న్యాయం అందించాలనే ఉద్దేశ్యంతో, ఎవరూ ఎటువంటి భయాందోళన లేకుండా నేరుగా ఎస్పీ నీ కలవచ్చు. పోలీసులు ప్రజల స్నేహితులుగా ఉండే విధంగా వ్యవహరించడమే మా లక్ష్యం.

# అనర్హులని తేలితే నిర్మాణం మధ్యలో ఉన్నా ఇంటి కేటాయింపును రద్దు చేస్తాం: పొంగులేటి హెచ్చరిక

### ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక వేగవంతం చేయాలన్న మంత్రి

### నిరు పేదలకే ప్రాధాన్యం ఇవ్వాలన్న మంత్రి

### నిర్మించే ఇళ్ల విస్తీర్ణం 600 చదరపు అడుగులు మించకూడదన్న మంత్రి

హైదరాబాద్, నేటి ఫోకస్ న్యూస్

ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అర్హులైన నిరుపేదలను గుర్తించడంలో జాప్యం చేయవద్దని, ఒకవేళ అనర్హులని తేలితే నిర్మాణం మధ్యలో ఉన్నప్పటికీ కేటాయింపును రద్దు చేస్తామని స్పష్టం చేశారు.

నేడు సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి మంత్రి పొంగులేటి.. ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి, నీట్ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇందిరమ్మ గృహాల కేటాయింపు అత్యంత పారదర్శకంగా జరగాలని, జాబితా 1, 2, 3లతో సంబంధం లేకుండా అర్హులైన నిరుపేదలను గుర్తించి వారికి గృహాలను కేటాయించాలని దిశానిర్దేశం చేశారు. లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి పొరపాట్లకు తావుండకూడదని, ఒకవేళ ఎవరైనా అనర్హులని తేలితే, నిర్మాణం మధ్యలో ఉన్నప్పటికీ వారి ఇంటి కేటాయింపును రద్దు చేస్తామని మంత్రి హెచ్చరించారు.

ఎంపిక చేసిన లబ్ధిదారుల తుది జాబితాకు సంబంధిత జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రుల ఆమోదం తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు. నిర్మించే ఇళ్ల విస్తీర్ణం 600 చదరపు అడుగులు మించకూడదని, ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతాల్లో 500 ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

అలాగే, భూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 5వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రాష్ట్రంలోని 28 మండలాల్లో భూభారతి సదస్సులు నిర్వహించనున్నట్లు మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఈ సదస్సుల ద్వారా ప్రజల భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఇక ఈ నెల 4న జరగనున్న జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష (నీట్) నిర్వహణకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది రాష్ట్రం నుంచి మొత్తం 72,572 మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరవుతున్నారని, ఇందుకోసం 24 జిల్లాల్లో 190 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, ముఖ్యంగా తాగునీటి వసతితో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మెడికల్ కిట్‌లను అందుబాటులో ఉంచాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులకు సూచించారు. పరీక్షల నిర్వహణ సజావుగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు.